సాక్షి
కృష్ణాజిల్లా
ఆదివారం । 22 । డిసెంబర్ । 2024



ఆకట్టుకున్న నృత్య రూపకం

విజయవాడ కల్చరల్: సిద్ధార్థ కళాపీఠం వేదికపై అంతర్జాతీయ నృత్య కళాకారిణి చావలి బాలాత్రిపుర సుందరి బృందం శనివారం రాత్రి ప్రదర్శించిన క్షీర సాగర మథనం నృత్య రూపకం ఆకట్టుకుంది.



పాలిటెక్నిక్ క్రీడల విజేత గుడ్లవల్లేరు

పాలిటెక్నిక్ అంతర కళాశాలల విజేతగా గుడ్లవల్లేరు ఏఏఎస్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కాలేజీ నిలిచింది. 47 పాయింట్లతో ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించింది. -8లో▸



ఫెన్సింగ్ రాష్ట్ర పోటీలు ప్రారంభం

రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళలు, పురుషుల ఫెన్సింగ్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఏపీ ఫెన్సింగ్ సంఘం అధ్యక్షుడు వెర్రు నాగేశ్వర రావు పోటీలను ప్రారంభించారు. -8లో▸

న్యూస్‌రీల్

కృష్ణా డీఎంహెచ్‌ఓగా శర్మిష్ఠ



గీతాబాయి



శర్మిష్ఠ

చిలకలపూడి(మచిలీపట్నం): కృష్ణా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జి.గీతాబాయి శనివారం బదిలీ అయ్యారు. ఆమె విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె స్థానంలో ఏలూరు జిల్లా డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎస్.శర్మిష్ఠను నియమించారు.

కృష్ణా డీసీ కమిటీ చైర్మన్‌గా దేవనబోయిన



చిలకలపూడి(మచిలీపట్నం): కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా కోడూరు డీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, వైస్‌చైర్మన్‌గా నిడుమోలు డీసీ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ఈ ఎన్నికల్లో కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవనబోయిన వెంకటేశ్వరరావు, వల్లూరుపల్లి గణేష్‌ను కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ సత్కరించారు. కృష్ణా డెల్టాలో రైతులకు విశిష్ట సేవలు అందించాలని వారికి సూచించారు. తొలుత డీసీ చైర్మన్, వైస్‌చైర్మన్లను ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో కె.చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాము పరిశీలన



చిలకలపూడి(మచిలీపట్నం): ఈవీఎం గోదాముల వద్ద 24 గంటలూ పూర్తిస్థాయి బందోబస్తు నిర్వహించి అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ ఆదేశించారు. ఆయన కృష్ణా జిల్లా కలెక్టరేట్‌లోని ఈవీఎం గోదామును శనివారం పరిశీలించారు. సీసీ కెమెరాలు, సర్వైలెన్స్ రూమ్‌ను తనిఖీ చేశారు. అక్కడి రిజిస్టర్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్, కలెక్టర్ డి.కె. బాలాజీ సంతకం చేసిన అనంతరం గోదాము తాళాలు తెరిచి ఈవీఎం, వీవీ ప్యాట్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో కె.చంద్రశేఖరరావు, ఆర్డీఓ కె.స్వాతి, మార్కెటింగ్ ఏడీ ఎల్.నిత్యానందం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనుక్షణం అప్రమత్తం

లబ్బీపేట(విజయవాడతూర్పు): భవానీ దీక్షల విరమణ సందర్భంగా వైద్య శిబిరాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని ఆదేశించారు. ఆమె శనివారం సీతమ్మవారి పాదాల వద్ద ఏర్పాటు చేసిన ఆరు పడకల శిబిరాన్ని పరిశీలించారు. డాక్టర్ సుహాసిని మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశాల మేరకు దీక్ష విరమణ సందర్భంగా ఇంద్రకీలాద్రి పరిసరాల్లో 27 వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. వాటిలో 24 గంటలూ మూడు షిఫ్టుల్లో 470 మంది వైద్య సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని, 108 వాహనాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. దీక్ష విరమణకు వచ్చిన వారికి అనారోగ్య పరిస్థితులు తలెత్తితే వెంటనే దగ్గర్లోని వైద్య శిబిరంలో సేవలు పొందొచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిడిమిక్ విభాగం హెల్త్ ఆఫీసర్ ఐ.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పెనమలూరు మండలం కానూరులో పేదలకు రగ్గులు పంపిణీచేస్తున్న దేవభక్తుని చక్రవర్తి, అన్నే చిట్టిబాబు తదితరులు



అవనిగడ్డ వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద కేక్‌కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సింహాద్రి



పెడన వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు పంచుతున్న ఉప్పాల రాము, జెడ్పీ చైర్పర్సన్ హారిక

జననేతా.. వర్ధిల్లు వెయ్యేళ్లు

- ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు
- కార్యకర్తలతో కలిసి కేక్‌లు కట్ చేసిన వైఎస్సార్ సీపీ నాయకులు
- జగన్ హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేసుకున్న పార్టీ శ్రేణులు
- జిల్లా వ్యాప్తంగా దుస్తుల పంపిణీ, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు



పమిడిముక్కల మండలం వీరంకిలాకులో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, పార్టీ శ్రేణులు

సాక్షి, మచిలీపట్నం: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను కృష్ణా జిల్లావ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా జరుపుకొన్నాయి. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాయి. పేద మహిళలకు చీరలు, రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశాయి. పేదలకు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాయి. పార్టీ నాయకులు భారీ కేక్‌లు కట్ చేసి, కార్యకర్తలు, ప్రజలకు పంపిణీచేశారు. అభిమాన నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సైతం స్వచ్ఛందంగా తమ అభిమాన నేత పుట్టిన రోజు వేడుకలను జరుపుకొన్నారు.

> అలుపెరగని యోధుడు.. ప్రజా సంక్షేమ రథసారథి.. అభివృద్ధి ప్రదాత.. జన హృదయ విజేత వైఎస్ జగన్‌కు ప్రజాదీవెనలు వెల్లువెత్తాయి. నవరత్న పథకాల సృష్టికర్తకు ప్రజలు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రజలు స్వచ్ఛందంగా కేకులు కట్‌చేసి, వేడుకలను జరుపుకొన్నారు.

■ అవనిగడ్డ నియోజకవర్గంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కేక్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పార్టీ యువ నాయకుడు సింహాద్రి వికాస్ రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. చల్లపల్లిలో జెడ్పీటీసీ రాజులపాటి కల్యాణి, ప్రసాద్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

■ పెడన వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉప్పాల రాము, జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక ఆధ్వర్యంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు జరిగాయి. కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు వెలివేల చిన బాబు, కూనసాని గరుడ ప్రసాద్, సంఘ మధుసూదన్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు కొండవీటి నాగబాబు, వైదాని వెంకటరాజు, పెద బాబు తదితరులు పాల్గొన్నారు.

■ గుడివాడలో జననేత వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 11వ వార్డులో నాయకుడు షేక్ సయ్యద్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. వరల వీధిలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఎం.వి . నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. భయ్యావారి వీధిలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతరావు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. బేతవోలు శాంతి శ్రమంలో వద్దులకు నూతన వస్త్రాలు పంపిణీచేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, ఎంపీపీలు పాల్గొన్నారు. గుడ్లవల్లేరు మండలంలోని గుడ్లవల్లేరు, కౌతరం, వెణుతురుమిల్లి గ్రామాల్లో జననేత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

■ పెనమలూరు నియోజకవర్గం, ఉయ్యూరు ప్రధాన సెంటర్‌లో చేపట్టిన మాజీ సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకల్లో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రణీత్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. గురుకుల విద్యాలయాల పాఠశాలలో విద్యార్థులకు భోజన వసతి కల్పించారు. కంకిపాడు పార్టీ కార్యాలయం వద్ద జెడ్పీటీసీ బాకీ బాబు చేపట్టిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి పాల్గొన్నారు. పెనమలూరు మండలంలోని పలు గ్రామాల్లో మాజీ సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

■ గన్నవరం నియోజకవర్గంలోని బాపులపాడు, ఉంగుటూరు, గన్నవరం, విజయవాడ రూరల్ మండలాల్లో మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గన్నవరం పార్టీ కార్యాలయంలో జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎస్సీ కాలనీలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ గౌసాని కేకు కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.

■ పామర్రు నియోజకవర్గంలోని పామర్రు, తోట్లవల్లూరు, పమిడిముక్కల, మొవ్వ మండలాల్లో మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జననేత వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన కేక్‌లు కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దాసరి అశోక్ కుమార్, దొంతిరెడ్డి శ్రీరామరెడ్డి పాల్గొన్నారు. పామర్రు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు డిక్షనరీలు అందజేశారు.

దీక్షతో విరమణ మహోత్సవం

శరణు...శరణు...భవానీ

- భవానీ దీక్షల విరమణ ప్రారంభం
- ఇంద్రకీలాద్రికి తరలివస్తున్న మాలధారులు
- అగ్నిప్రతిష్టాపనతో ప్రారంభమైన విరమణలు
- తొలి రోజు భవానీల రద్దీ నామమాత్రమే



అర్జునవీధిలో ఏర్పాటుచేసిన హోమ గుండాన్ని వెలిగిస్తున్న ఆలయ అర్చకులు, ఈఓ తదితరులు



మహామండపం వద్ద దీక్ష విరమణ చేస్తున్న భవానీలు



దీక్ష విరమణకు వచ్చిన భవానీమాలధారులు



దుర్గమ్మ ఉత్సవమూర్తికి హారతులిస్తున్న అర్చకులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శరణు.. శరణు.. భవానీ శరణు.. జై భవానీ.. జైజై దుర్గాభవానీ.. అంటూ సాగిన జగజ్జనని నామస్మరణతో ఇంద్రకీలాద్రికి పరవశించింది. దుర్గ అన్న నామస్మరణతోనే సర్వ దుర్గతులను తొలగించే దుర్గమ్మ దీక్షలు తుది ఘట్టానికి చేరుకున్నాయి. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై భవానీ దీక్ష విరమణ మహోత్సవాలు శనివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున అమ్మవారి ప్రధాన ఆలయంలో మూలవిరాట్‌కు సుప్రభాత సేవ, నిత్య పూజల అనంతరం ఆలయ ప్రాంగణం నుంచి ఆలయ అర్చకులు, వేద పండితులు మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ అగ్నిహోత్రంతో హోమగుండాలకు చేరుకున్నారు. గోశాల వద్ద ఏర్పాటు చేసిన హోమగుండాల్లో అగ్నిప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఈఓ కె.ఎస్.రామరావు, డీఈఓ రత్నరాజు, స్థానాచార్య శివప్రసాద్ శర్మ, వైదిక కమిటీ సభ్యుడు రంగావఝ్ఝల శ్రీనివాసశాస్త్రి, ఇతర అర్చకులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని క్యూలైన్‌లో వేచి ఉన్న భవానీలను అమ్మవారి దర్శనానికి అనుమతించారు. భవానీ మాలధారులు కుటుంబ సమేతంగా దుర్గమ్మను దర్శించుకున్నారు. మహామండపం వద్దకు చేరుకున్న భవానీలు తలపై ధరించిన ఇరుముడులను గురు భవానీల చేతుల మీదగా అమ్మవారికి సమర్పించడంతో పాటు మాల విరమణ చేశారు. హోమగుండాల్లో నేతి కొబ్బరికాయలు, ఆ సమీపంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో నీటి కొబ్బరి కాయలు సమర్పించి దీక్షను పరిపూర్ణం చేసుకున్నారు. అనంతరం లడ్డూ ప్రసాదాలను కొనుగోలు చేసి సీతమ్మ వారి పాదాల వద్దకు చేరుకుని తలనీలాలను సమర్పించారు.

అమ్మసేవలో 30 వేల మంది భవానీలు

దీక్ష విరమణను పురస్కరించుకుని అమ్మవారి ఆలయాన్ని వివిధ వర్ణాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి శుక్రవారం రాత్రి నగరానికి చేరుకున్న భవానీలు తెల్లవారుజామున పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించి గిరి ప్రదక్షిణ పూర్తి చేశారు. అనంతరం వినాయకుడి గుడి నుంచి క్యూలైన్ల ద్వారా కొండపైకి చేరుకుని అమ్మవారిని దర్శించుకోవడంతో పాటు ఇరుముడులను సమర్పించి, నేతి కొబ్బరి కాయను హోమగుండాలలో అర్పించి దీక్షను పరిపూర్ణం చేసుకున్నారు. దీక్ష విరమణలకు తొలి రోజు భవానీ రద్దీ నామమాత్రంగా ఉండగా, సాధారణ భక్తుల రద్దీ అధికంగా కనిపించింది. తొలి రోజు సాయంత్రానికి 30 వేల మంది భవానీలు అమ్మవారిని దర్శించుకుని దీక్షలను విరమించారని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

యాగశాలలో శతచండీయాగం

భవానీ దీక్ష విరమణలను పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వర స్వామి ఆలయం సమీపంలోని యాగశాలలో శత చండీ యాగాన్ని ప్రారంభించారు. తొలుత గణపతి పూజ నిర్వహించిన ఆలయ అర్చకులు, వేద మంత్రోచ్చారణ మధ్య శత చండీయాగాన్ని ప్రారంభించారు. పూజా కార్యక్రమాలలో ఆలయ ఈఓ రామరావు పాల్గొన్నారు. ఐదు రోజుల పాటు యాగాన్ని నిర్వహిస్తామని ఆలయ అర్చకులు పేర్కొన్నారు.

13 వేల మందికి..

దీక్ష విరమణలకు రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసిన భవానీలకు దేవస్థానం అన్ని సదుపాయాలను కల్పిస్తోంది. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భవానీలకు ఆలయ ప్రాంగణంలో అడుగడున మంచినీటిని సరఫరా చేస్తుండగా, దర్శనం పూర్తయి, ఇరుముడులను సమర్పించిన పిమ్మట మహా మండపం ఎదుటి షెడ్డులో అల్పాహారం, అన్న ప్రసాద వితరణ చేపట్టింది. తొలి రోజు 13 వేల మందికి దేవస్థానం అల్పాహారం , భోజనాలు అందజేసింది.

భవానీలకు సకల సదుపాయాలు

దీక్ష విరమణలకు విచ్చేసే భవానీలకు అవసరమైన అన్ని సదుపాయాలను దేవస్థానం కల్పిస్తోందని ఆలయ ఈఓ కె.ఎస్.రామరావు తెలిపారు. దీక్ష విరమణ ప్రారంభమైన వెంటనే మహా మండపం, గోశాల, కనకదుర్గ నగర్ వద్ద ఏర్పాట్లను ఈఓ రామరావు పరిశీలించారు.

Exclusive
SSC
(Staff Selection Commission)
CGL / CHSL / MTS / GD CONSTABLES
and All other Competitive Exams
Batches on 4-1-2025 (1.30pm - 4.30pm)
Sreedhar's® COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

BANK { Clerks POs
RRB (Railway Recruitment Board) SSC (Staff Selection Commission)
and All other Competitive Exams
Batches on 1-1-2025 (10 am - 1 pm)
Sreedhar's® COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

మాదకద్రవ్యాలను అరికట్టాలి

కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ చిత్రంలో ఎస్పీ గంగాధరరావు, జేసీ గీతాంజలిశర్మ

చిలకలపూడి(మచిలీపట్నం): కృష్ణా జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలని కలెక్టర్ డి.కె.బాలాజీ పేర్కొన్నారు. తన చాంబర్‌లో ఎస్పీ ఆర్ గంగాధరరావు, జేసీ గీతాంజలిశర్మతో కలిసి మాదకద్రవ్యాలను నియంత్రించేందుకు అధికారులతో శనివారం సాయంత్రం సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల వద్ద మాదకద్రవ్యాల వినియోగంపై గట్టి నిఘా ఉంచాలన్నారు. విద్యార్థులు ఎవరైనా మాదకద్రవ్యాలు వాడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే వారి తల్లిదండ్రులతో మాట్లాడాలన్నారు. ఇందు కోసం ముందుగా కళాశాలల ప్రిన్సిపాల్స్, పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి మాదకద్రవ్యాలు వినియోగిస్తున్న విద్యార్థులను గుర్తించాలన్నారు. మాదకద్రవ్యాల గుర్తింపు కోసం సంబంధిత పరికరాలు కొనుగోలు చేయటం ద్వారా అరికట్టొచ్చని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఎస్పీ ఆర్.గంగాధరరావు కలెక్టర్‌ను కోరారు. మచిలీపట్నంలో ఉన్న రిహాబిలిటేషన్ సెంటర్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఇప్పటికే మాదకద్రవ్యాలను సేవించి చికిత్స పొందుతున్న వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపి సాధారణ పరిస్థితికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ జి.గీతాబాయి తదితరులు పాల్గొన్నారు.





క్లుప్తంగా

పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం



కారుణ్య నియామక పత్రాన్ని అందజేస్తున్న కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధరరావు

కోనేరుసెంటర్: పోలీస్ శాఖలో పనిచేస్తూ అకాల మరణం చెందిన సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావు పేర్కొన్నారు. ఏఆర్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ 2021 మే 26న కోవిడ్‌తో మరణించిన పి.ప్రేమ్‌కుమార్ సతీమణి జమీమకు శనివారం కారుణ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కోవిడ్ సమయంలో అనేక మంది పోలీసులు ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వర్తించారన్నారు. అలాంటి సందర్భంలో చాలా మంది కోవిడ్ బారినపడి ప్రాణాలు పోగొట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి కుటుంబాలకు అండగా నిలవాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందన్నారు. బాధిత కుటుంబాలకు ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చినా నేరుగా జిల్లా అధికారులను కలిసి వారి సహాయాన్ని పొందవచ్చని చెప్పారు. ప్రేమ్‌కుమార్ సతీమణికి జిల్లా పోలీస్ కార్యాలయంలోనే టైపిస్ట్‌గా ఉద్యోగ అవకాశాన్ని కల్పించామన్నారు. కార్యక్రమంలో సీసీ, సెక్షన్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఎస్‌జీఎఫ్ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీలు

విజయవాడస్పోర్ట్స్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) అండర్-17, 19 రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు కృష్ణలంకలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 22వ తేదీ ఆదివారం నుంచి ప్రారంభిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ అండర్-19 కృష్ణాజిల్లా కార్యదర్శి వి.రవికాంత తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ సంయుక్తంగా ఈ పోటీలను నిర్వహిస్తోందన్నారు. ఈ నెల 23వ తేదీ వరకు జరిగే పోటీల్లో రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల క్రీడాకారులు పాల్గొంటారని చెప్పారు.

అన్ని శాఖల సమన్వయంతో దీక్షల విరమణ

బందోబస్తుపై సీపీ సమీక్ష



మీడియాతో మాట్లాడుతున్న సీపీ రాజశేఖరబాబు, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, అధికారులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లను అన్ని శాఖల సమన్వయంతో చేపట్టామని, భవానీలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు పేర్కొన్నారు. భవానీ దీక్షల విరమణను పురస్కరించుకుని చేపట్టిన ఏర్పాట్లను సీపీ రాజశేఖరబాబు, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, డీసీపీలు గౌతమి షాలి, కృష్ణమూర్తి నాయుడు, రామకృష్ణలు శనివారం పరిశీలించారు. తొలుత కమాండ్ కంట్రోల్ రూమ్‌లోని సీసీ కెమెరాల పుటేజీని పరిశీలించారు.

6 వేల మంది పోలీసులతో బందోబస్తు..

అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడారు. దీక్షల విరమణలకు సుమారు 7 లక్షల మంది విచ్చేస్తారని అంచనా వేస్తున్నామని, భవానీల కోసం దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. సుమారు 6 వేల మంది పోలీసు సిబ్బంది దీక్ష విరమణ బందోబస్తులో ఉన్నారన్నారు. ఆలయ పరిసరాలతో పాటు నగరంలోని కీలక ప్రాంతాల్లో మొత్తం 1,900 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, అస్త్రం యాప్ ద్వారా ట్రాఫిక్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భవానీల రద్దీని మానిటరింగ్ చేసేందుకు అన్ని శాఖలు సమన్వయం చేసుకుని ముందుకు వెళ్తున్నామన్నారు. చిన్న పిల్లల భద్రత కోసం వారి చేతికి ట్యాగ్‌ను వేస్తున్నామని, ఆ ట్యాగ్‌లో చిన్నారుల తల్లిదండ్రుల పూర్తి వివరాలను పొందుపరుస్తున్నామని తెలిపారు. ఆర్టీసీ, రైల్వే అధికారులతో సమన్వయం చేసుకుని భవానీల రద్దీని అంచనా వేస్తున్నామన్నారు. హోల్డింగ్ ఏరియాలలో టీటీడీ తరహాలో ఏర్పాట్లు చేశామని, మున్సిపల్ కమిషనర్ సహకారంతో 17 ప్రదేశాల్లో ఐటీఎంఎస్ వ్యవస్థను ఏర్పాటు చేశామని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ.. వీఎంసీ శానిటేషన్‌కు పెద్ద పీట వేస్తోందని, 8 ప్రదేశాల్లో 150కి పైగా టాయిలెట్స్ అందుబాటులో ఉంచామని, వీటి నిర్వహణ కోసం 24 గంటలు పని చేసేలా సిబ్బందిని నియమించామన్నారు. అదే విధంగా తాగునీటికి ఇబ్బందులు ఏర్పడకుండా 10 లక్షల వాటర్ బాటిళ్లను, 5 లక్షల వాటర్ ప్యాకెట్లను సిద్ధం చేశామన్నారు. భవానీలు స్నానఘాట్లలో వదిలి వెళ్లే దుస్తులను ఎప్పటికప్పుడు తీసేందుకు అదనపు సిబ్బందిని నియమించామని చెప్పారు.

ఎన్టీఆర్ వర్సిటీ యోగా జట్ల ఎంపిక



వర్సిటీ యోగ జట్లతో రిజిస్ట్రార్ రాధికారెడ్డి, కోచ్ శరవణ

విజయవాడస్పోర్ట్స్: డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం యోగా పురుషులు, మహిళల జట్లను విశ్వవిద్యాలయం క్రీడా విభాగం కార్యదర్శి డాక్టర్ ఇ.త్రిమూర్తి శనివారం ప్రకటించారు. ఇటీవల నిర్వహించిన ఎంపిక పోటీల్లో అత్యంత క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన క్రీడాకారులను ఎంపిక చేశామని వెల్లడించారు. మహిళల జట్టుకు ఎన్ఆర్ఐ వైద్య కళాశాల(చినకాకాని) విద్యార్థినులు జి.శ్రీజ, జి.శ్రావణి, కె.హరిణి, ఎస్.కె.కామర్జాహాన్, ఎస్.కె.కరిష్మ, వి.సౌందర్య, ఎస్‌పీఎంఎస్ యోగా వైద్య కళాశాల(గుంతకల్) విద్యార్థిని టి.వి.హైందవి, పురుషుల జట్టుకు ఎన్ఆర్ఐ వైద్య కళాశాల(చినకాకాని) విద్యార్థులు పి.నవీన్‌కుమార్, టి.లవన్న, పి.ముఖేష్, షిబ్నత్‌పాల్, వై.గోపీకృష్ణ, మాంటిసోరి ఫిజియోథెరపీ వైద్యకళాశాల (విజయవాడ) విద్యార్థి ఎల్.సాయికృష్ణ, సిబార్ దంత కళాశాల (తక్కెళ్లపాడు) విద్యార్థి జి.సాయికిరణ్ ఎంపిక య్యారు. ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు భువనేశ్వర్‌లోని కళింగ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగే అఖిల భారత అంతర విశ్వవిద్యాలయాల పోటీలకు ఈ జట్లు ప్రాతినిధ్యం వహిస్తాయని, ఈ జట్లకు కోచ్‌గా డాక్టర్ కె.శరవణ, మేనేజర్‌గా పి.జగదీశ్వరరావు వ్యవహరిస్తారు. ఎంపికైన క్రీడాకారులను విశ్వవిద్యాలయం ప్రాంగణంలో రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి శనివారం అభినందించారు.

ఉమ్మడి కృష్ణా కేబుల్ ఆపరేటర్ల సమావేశం

గన్నవరం: స్థానిక కొత్తపేటలోని రోటరీ ఆడిటోరియంలో శనివారం ఉమ్మడి కృష్ణాజిల్లా కేబుల్ ఆపరేటర్ల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జి.వెంకటరెడ్డికి కేబుల్ ఆపరేటర్లు పలు సమస్యలను విన్నవించారు. సెట్‌అప్ బాక్స్ రెంటల్ కింద కేబుల్ ఆపరేటర్లు చెల్లిస్తున్న రూ.59 తొలగించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నెట్‌వర్క్ సర్వీస్ సమస్యలను పరిష్కరించాలని, కేబుల్ ఆపరేటర్లకు అవసరమైన సెట్ ఆప్ బాక్స్‌లను సరఫరా చేయాలన్నారు. కేబుల్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.



సందిగ్ధంలో కోటిలింగాల దత్తత

- శుక్రవారం దత్తత అంటూ రికార్డులు అందజేత
- 24 గంటల్లో ఆలయానికి వెళ్లాలని ఈవోకు కమిషనర్ ఆదేశం
- అయోమయంలో కోటిలింగాల సిబ్బంది



జగ్గయ్యపేట మండలం ముక్త్యాల గ్రామంలోని కోటిలింగాల హరిహర మహా క్షేత్రం

ముక్త్యాల(జగ్గయ్యపేట): మండలంలోని ముక్త్యాల గ్రామ సమీపంలోని కోటిలింగ మహా క్షేత్రంలోని కామాక్షి సమేత పంచముఖ అమృతలింగేశ్వర స్వామి వారి ఆలయాన్ని గుంటూరు జిల్లా తాళ్లాయపాలెం శైవక్షేత్ర వ్యవస్థాపకుడు శివస్వామికి దత్తత ఇవ్వటంపై సందిగ్ధం నెలకొంది. జిల్లా దేవదాయ శాఖ ఏసీ సీతారామయ్య శుక్రవారం ఆలయానికి చెందిన రికార్డులు శివస్వామికి దత్తత ఇస్తూ ఆలయ ధర్మాధికారిగా బాధ్యతలు అప్పగించారు. అయితే దత్తత ఇచ్చిన 24 గంటల్లోనే దేవదాయ శాఖ కమిషనర్ నుంచి శనివారం ఉదయం ఆలయ ఈవో దుర్గానాగేశ్వరరావును ఆలయానికి వెళ్లి ఈవోగా విధులు నిర్వహించాలని ఆదేశించటంతో ఆగమేఘాలపై వెళ్లారు. దీంతో శివక్షేత్రానికి దత్తత సందిగ్ధంలో పడింది.

ఫోన్లు స్విచ్ఛాఫ్..

శనివారం ఉదయం సీఎంవో కార్యాలయం నుంచి దేవదాయ శాఖ కమిషనర్‌కు ఫోన్ రావటంతో పాటు అధికారులు కమిషనర్‌ను కలవాలని ఆదేశాలొచ్చాయి. శివక్షేత్రానికి కోటిలింగాలకు దత్తత ఇచ్చే ప్రక్రియ ప్రస్తుతం నిలిచిపోయిందని అధికారులు అంటున్నారు. ఈ ఆలయంపై 2009 నుంచి లోకాయుక్తలో వాదనలు, ప్రతివాదనలు జరుగుతుండటంతో అధికారులకు లోకాయుక్త నుంచి అక్షింతలు పడినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా స్థానిక అధికార పార్టీ నాయకుల మధ్య విబేధాలు కూడా కారణమని సమాచారం. విషయం తెలుసుకున్న శివస్వామి, ఆయన బృంద సభ్యులు కోటిలింగాలలోనే మకాం వేసినట్లు తెలుస్తోంది. ఈ నెల 23 వరకు ఆలయ అధికారుల ఫోన్లు స్విచ్ఛాఫ్ చేయాలని దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశించినట్లు సమాచారం.

నిరసన ప్రదర్శనలు, ధర్నాలు జయప్రదం చేయండి



మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు తదితరులు

కృష్ణలంక(విజయవాడతూర్పు): మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 26, జనవరి 3, 10 తేదీల్లో తలపెట్టిన ప్రదర్శనలు, ధర్నా కార్యక్రమాలు జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కారదర్శి కె.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. గవర్నర్‌పేటలో రాఘవయ్య పార్కు సమీపంలోని బాలోత్సవ భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంపై టీడీపీ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తోందన్నారు. మున్సిపల్ కార్మికులకు గత 17 రోజుల సమ్మె ఒప్పందాలైన రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, ఎక్స్‌గ్రేషియో పెంపు, దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం, ఇంజినీరింగ్ కార్మికులకు జీఓ నంబర్ 36 ప్రకారం జీతాలు చెల్లింపు చేయడం లేదన్నారు. వీటితో పాటు పర్మినెంట్ కార్మికులకు సంబంధించి సంక్షేమ పథకాలు, సరెండర్ లీవ్‌లు, జీపీఎఫ్ అకౌంట్లు వీటన్నింటికీ సంబంధించి వెంటనే జీవోలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం జరిగే నిరసన ప్రదర్శనలు, ధర్నాల్లో మున్సిపల్ కార్మికులందరూ పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు.

ఫెన్సింగ్ రాష్ట్ర పోటీలు ప్రారంభం

విజయవాడస్పోర్ట్స్: ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయం వద్ద రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళలు, పురుషుల ఫెన్సింగ్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ ఫెన్సింగ్ సంఘం అధ్యక్షులు వెర్రు నాగేశ్వరరావు ఈ పోటీలను ప్రారంభించారు. రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి 140 మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరైనట్లు సంఘం కార్యదర్శి జి.ఎస్.వి.కృష్ణమోహన్ తెలిపారు. మహిళల విభాగం పోటీలను ఆదివారం నిర్వహిస్తామని, ఈ నెల 23వ తేదీన మహిళలు, పురుషుల రాష్ట్ర జట్లను ఎంపిక చేస్తామని వెల్లడించారు. ఎంపికైనట్లు ఈ నెల 31 నుంచి జనవరి మూడో తేదీ వరకు కేరళలో జరిగే జాతీయ పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తాయని చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీలు, రాష్ట్ర జట్ల ఎంపికను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు కృష్ణాజిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి నాగం సతీష్ తెలిపారు.

పాలిటెక్నిక్ క్రీడల విజేత గుడ్లవల్లేరు టీమ్




గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ కాలేజీ జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న నిర్వాహకులు

విజయవాడస్పోర్ట్స్: కృష్ణా రీజియన్ పాలిటెక్నిక్ అంతర కళాశాలల బాలుర క్రీడా పోటీల్లో గుడ్లవల్లేరు ఏఏఎస్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులు సత్తా చాటారు. వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, అథ్లెటిక్స్, చెస్, టేబుల్ టెన్నిస్ క్రీడాంశాల్లో జరిగిన పోటీల్లో అత్యంత క్రీడా నైపుణ్యం ప్రదర్శించి అత్యధికంగా 47 పాయింట్లతో ఓవరాల్ చాంపియన్స్‌గా నిలిచారు. స్పోర్ట్స్ చాంపియన్‌షిప్‌ను 41 పాయింట్లతో విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్(జీపీటీ) కాలేజీ, గేమ్స్ చాంపియన్‌షిప్‌ను 25 పాయింట్లతో గుడ్లవల్లేరు కాలేజీ విద్యార్థులు సొంతం చేసుకున్నాయి. రెండు రోజుల పాటు హోరాహోరీగా జరిగిన ఈ పోటీలు శనివారం ముగిశాయి.

విజేతలకు ట్రోఫీలు అందజేత

వ్యక్తిగత విభాగంలో గుడ్లవల్లేరు కాలేజీ విద్యార్థి బి.జయకుమార్ ఓవరాల్ చాంపియన్‌షిప్ దక్కించుకున్నారు. వాలీబాల్ క్రీడలో శ్రీజ్యోతి పాలిటెక్నిక్(కలవపాముల), శ్రీసారథి పాలిటెక్నిక్(నూజివీడు), బాల్ బ్యాడ్మింటన్‌లో ఏఏఎస్ఎం(గుడ్లవల్లేరు), జీపీటీ(విజయవాడ), చెస్‌లో ఏఏఎస్ఎం(గుడ్లవల్లేరు), శ్రీజ్యోతి పాలిటెక్నిక్(కలవపాముల), కబడ్డీలో ఆర్కే కాలేజీ(కేతనకొండ), శ్రీవాసవీ కాలేజీ(నందమూరు), షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో వీకేఆర్‌వీఎన్‌బీ కాలేజీ(గుడివాడ), డీవీఆర్ అండ్ డాక్టర్ హెచ్ఎస్ మిక్ కాలేజీ(కంచికచర్ల), డబుల్స్‌లో నూజివీడు పాలిటెక్నిక్(నూజివీడు), ఏఏఎస్ఎం(గుడ్లవల్లేరు), టేబుల్ టెన్నిస్ సింగిల్స్‌లో ఎంవీఆర్ కాలేజీ(పరిటాల), శ్రీవాసవి కాలేజీ(నందమూరు), డబుల్స్‌లో ఎంవీఆర్ కాలేజీ(పరిటాల), డీవీఆర్ అండ్ డాక్టర్ హెచ్ఎస్ మిక్ కాలేజీ(కంచికచర్ల) జట్లు వరుసగా విన్నర్, రన్నర్‌లుగా నిలిచాయి. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం.విజయసారథి, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, పీడీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమల్‌బాషా, పోటీల కార్యనిర్వాహక కార్యదర్శులు పద్మావతి, సీహెచ్ మధుసూదనరావు విజేతలకు ట్రోఫీలు అందజేశారు.

'ద్రవిడ సూరీడు' పుస్తకావిష్కరణ



ద్రవిడ సూరీడు పుస్తకాన్ని ఆవిష్కరించిన చిరంజీవులు, రవీంద్రనాథ్ బాబు, రచయిత బ్రహ్మయ్య

భవానీపురం(విజయవాడపశ్చిమ): బహుముఖ ప్రజ్ఞాశాలి, తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి కరుణానిధి స్ఫూర్తితో బీసీలు రాజ్యాధికారం దిశగా పయనించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. భవానీపురంలోని హరిత బెరంపార్క్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం సీనియర్ జర్నలిస్ట్, రచయిత అన్నవరపు బ్రహ్మయ్య రచించిన 'ద్రవిడ సూరీడు'(కరుణానిధి జీవిత చరిత్ర) పుస్తకాన్ని విశ్రాంత ఐఏఎస్ అధికారి, తెలంగాణ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టి.చిరంజీవులు ఆవిష్కరించారు. సీనియర్ పాత్రికేయుడు వీవీ సత్యనారాయణ పుస్తకాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా చిరంజీవులు మాట్లాడుతూ.. దేశంలో బీసీలు, ఓబీసీలు సగర్వంగా తలెత్తుకుని తిరిగేలా చేసింది తమిళనాడు రాష్ట్రం అన్నారు. చాలా రాష్ట్రాల్లో బీసీల పరిస్థితి దయనీయంగా ఉందని చెప్పారు. తమిళనాడు రాష్ట్రంలో మాదిరిగా మరెక్కడా ద్రవిడ ఉద్యమాలు వంటివి జరగలేదన్నారు. ఐపీఎస్ రిటైర్డ్ అధికారి, బీఎస్పీ నాయకుడు డాక్టర్ జే పూర్ణచంద్రరావు రాజకీయాల్లో అగ్రవర్ణాలవారు బీసీలను తమ అనుచరులుగా ఉపయోగించుకుంటూ ఎదగనీయకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు మాట్లాడుతూ.. కాన్షీరాం ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత బీసీలపై ఉందన్నారు. పుస్తక రచయిత అన్నవరపు బ్రహ్మయ్య మాట్లాడుతూ.. బీసీల హక్కుల కోసం పోరాడిన కరుణానిధి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విశ్రాంత ఐపీఎస్ అధికారి ఎం.రవీంద్రనాథ్‌బాబు అధ్యక్షత వహించిన సభలో బీసీ నాయకులు కొలనుకొండ శివాజీ, ఎన్వీ రావు, మల్కాపురం కనకారావు, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి, రచయిత డాక్టర్ ఎం.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నంబూరి తేజ్ భరత్

రామవరప్పాడు: విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే నైతిక విలువలు అలవర్చుకోవాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. విజయవాడ రూరల్ మండలం నిడమానూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో శనివారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ ఓపిక, విశ్వాసం, నమ్మకమనే మూడు లక్షణాలను ప్రతి విద్యార్థి అలవరుచుకున్నప్పుడే భవిష్యత్‌లో విజయాలు సాధించగలరన్నారు. ముఖ్య అతిథి మిషన్ డైరెక్టర్, మెప్మా నంబూరి తేజ్ భరత్ ఐఏఎస్ మాట్లాడుతూ లక్ష్యాలను నిర్దేశించుకుని ఎన్ని కష్టాలు వచ్చినా వాటిని సాధించే దిశగా అడుగులు వేయాలన్నారు. అనంతరం పాఠశాలలో 10, 12వ తరగతుల్లో ప్రథమ స్థానాన్ని సాధించిన విద్యార్థులకు హోంమంత్రి బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో సీబీఎస్ఈ రీజనల్ ఆఫీసర్ సువేందు శేఖర్ దాస్, పాఠశాల ప్రిన్సిపాల్ భువనేశ్వరన్, ప్రావైస్ చైర్మన్ పరిమి నరేంద్రబాబు, పి.సునంద, డైరెక్టర్ పరిమి పవన్‌చంద్, కడియాల ప్రవీణ్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్ డేవిడ్ రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

REAL ESTATE

■ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ VUDA కాలనీలో మరియు నున్న ఊరిలో స్థలం, పొలాలు అమ్మదలచిన సంప్రదించండి. డైరెక్ట్ ✆ 98484 47927

■ గొల్లపూడి, రాయనపాడు, కంచికచర్ల పరిసర ప్రాంతాలలో వెంచర్లలో గల ప్లాట్లు, కమర్షియల్, అపార్ట్‌మెంట్స్, పొలాలు అమ్మదలచిన వారు సంప్రదించండి ✆ 92469 61688

FLAT FOR SALE

■ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, మారుతీ కార్ల షోరూం వెనుక, పిడిసాయి హైట్స్‌లో 4th ఫ్లోర్, E/F, W/F ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK రెండు ఫ్లాట్స్ (టోటల్ ప్లింత్ 1431 చ.అ) Ready to Occupy. Price 53 Lakhs. ✆ 98492 42413

■ గన్నవరం: 3వ ఫ్లోర్ 3 BHK ఇండివిడ్యువల్ ఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్ (2200 Sft x 4300 price) అమ్మకమునకు కలదు. కిరణ్ బిల్డర్. ✆ 76748 19123

■ VJA మొగల్‌రాజపురం, జమ్మిచెట్టు సెంటర్ సమీపంలో లోటస్ టవర్స్‌లో 3 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్రదించండి. ✆ 80195 09943

■ VJA తాడిగడప సెంటర్‌కి 0.5 KMలో 100 అ॥ల రోడ్‌లో గృహప్రవేశానికి రెడీగా ఉన్న ప్రీమియం ఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ✆ 94406 18170, 98661 48120

■ ఇబ్రహీంపట్నం, HYD-VJA హైవేకి సమీపంలో పరమేశ్వరి టవర్స్, 2 BHK, 1st ఫ్లోర్, West Facing, 1036 Sft. హై క్వాలిటీ నిర్మాణం అమ్మబడును. ✆ 94933 13567, 99489 87861

■ సీతారామపురంలో 2 BHK ఫ్లాట్స్ ఫుల్లీ ఫర్నిష్డ్, వెంటిలేషన్, ఫ్లోర్‌కి ఒకటి, టోటల్ 1397 Sft, వెస్ట్ ఫేస్, జనరేటర్, లిఫ్ట్ గృహప్రవేశానికి సిద్ధం. ✆ 99498 44899

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

■ హరివిల్లు వారి 15వ నూతన 50 ఎకరాల టౌన్‌షిప్‌లో ఇండిపెండెంట్ హౌసెస్, 183 గజాల ప్లాట్లు బందరు రోడ్డు కి దగ్గరగా 27 లక్షలకే... ✆ 78937 66996

HOUSE FOR SALE

■ కొడాలి గ్రామంలో ఇళ్ళ మధ్యన 6 సెంట్ల స్థలంలో ఉన్న డాబా ఇల్లు మరియు మంటాడ సెంటర్‌కు 1 KM దూరంలో N/E కార్నర్ 248 గ॥ స్థలం అమ్మకం. Ph: 99893 61801

INDEPENDENT HOUSE FOR SALE



మచిలీపట్నం "D" Mart & PVR Mallకి 100 అడుగుల దూరంలో 185 Sqyd ఇండిపెండెంట్ ఇల్లు (N/F) అమ్మకమునకు కలదు. 24Hrs Water, Carparking 9845793028, 9949856887

■ For sale - G+1 Independent House in Labbipeta, Vijayawada - Area : 360 Yds. Contact : 74160 66284, 74162 47272

LAND FOR SALE

■ అమరావతి రాజధాని పరిధిలో కంతేరు నుండి తాడికొండ వెళ్ళు రహదారికి సమీపంలో టాంకరోడ్ ఫేసింగ్‌లో 1/2 ఎకరం భూమి అమ్మకమునకు కలదు. సంప్ర. ✆ 99592 43663

PLOT FOR SALE

■ నున్న, వికాస్ కాలేజ్ రోడ్డులో, జగనన్న కాలనీ వెనుక 10 సెంట్లు ఫామ్ ల్యాండ్ రూ. 20 లక్షలకే అమ్మకం. విజయవాడ బస్టాండ్‌కు కేవలం 18 KM పరిధిలో కలదు. ✆ 98486 65559, 79978 00008

■ VJA పోరంకి వెంకటాపురం, సీతాపురం, AVM కాలనీల్లో 240, 260 చ.గ. & పెనమలూరు హరివిల్లు వెంచర్‌లో 183, 335, 366, 550 గ. ఇండ్ల మధ్య CRDA ప్లాట్లు కలవు ✆ 92464 73929

■ విజయవాడ-గుంటూరు హైవే కాజ టోల్‌గేట్ దగ్గర చ.గ. 24,500/- & రాజధాని దగ్గర కంతేరులో చ.గ. 25,000/- CRDA ప్లాట్లు లోన్ సౌకర్యంతో కలదు. ✆ 99859 40379

■ బందరు హైవే, bell కంపెనీ దగ్గరలో ఇళ్లను ఆనుకొని ఉన్న Plots అమ్మకానికి కలవు. గజము కేవలం 4500/- మాత్రమే. ✆ 63040 88729

■ ఫ్లాష్! ఫ్లాష్!! అమరావతి రాజధానికి దగ్గరలో మెయిన్ రోడ్ ఆనుకొని 40 ఎకరాల మెగా CRDA వెంచర్‌లో ఈస్ట్ & కార్నర్ ఫ్లాట్స్ కొరకు & బ్యాంక్ లోన్ సౌకర్యంతో ✆ 93468 22484

TO-LET

■ Palakeeti vijsya gandhi D.No 23-29-2, Potturivari Street M.L.A Subbaraju Sandu, Satyanarayanapuram, Vijayawada - 520011 Ph: 99484 77097

TO-LET COMMERCIAL

■ హాస్టల్: 1st & 2nd ఫ్లోర్స్, 12 బెడ్ రూమ్స్ విత్ ఎటాచ్డ్ బాత్‌రూమ్స్, విజయవాడ చుట్టుగుంట BSNL ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర అద్దెకు కలదు, సంప్ర: ✆ 94905 11849

SERVICES

■ విద్యాసంస్థల అభివృద్ధి కొరకు స్థిరాస్తి హామీ (Deposit of Title Deed of Memorandum) పై దీర్ఘకాలిక లోన్ 10% సాలుసరి చక్రవడ్డీకు కావలెను. ప్రతి నెలా వడ్డీ చెల్లించబడును. బెజవాడ రాజారావు హైస్కూల్, అరవింద వీధి, విద్యాధరపురం, VJA-12. ✆ 89859 17897, 94402 80263.

BUSINESS OFFER

■ మీరు లాభదాయకమైన వ్యాపారాన్ని ప్రారంభించండి, లేడీస్ శానిటరీ ప్యాడ్, బేబీ డైపర్ మెషిన్, ప్లాస్టిక్ ఉద్యోగ్ స్థాపించండి, బైబ్యాక్ అగ్రిమెంట్‌తో (ప్రభుత్వంచే ఆమోదించబడినది) సంప్ర॥ 8376001873, 96430 10487, 8376089771, 011-25920179

■ గార్మెంట్ & ఫుట్‌వేర్ ప్రొడక్ట్స్ కొరకు డిస్ట్రిబ్యూటర్లు కావలెను. ఆసక్తి, ఆర్థికస్తోమత కలిగినవారు సంప్రదించగలరు. వాట్సాప్: Ph: 9492251262

LEARNING (DRIVING)

■ సైకిల్ త్రొక్కడం, ద్విచక్ర వాహనం నడపడం (అన్ని వయస్సుల వారికి) మీ ఇంటి వద్దకే వచ్చి మీ సమక్షంలో నేర్పబడును. సంప్ర॥ ✆ 99632 51607

WANTED

■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు. హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర॥ ✆ 93921 33234

■ విజయవాడ పరిసర ప్రాంతాలలో తేలప్రోలు దగ్గర, సెః గార్డ్స్, హౌస్‌కీపర్స్, అనుభవం కలిగిన ఫీల్డ్ ఆఫీసర్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 90692 34678

■ ప్రముఖ RMK TV ఛానల్లో మీ జిల్లాలో పని చేయుటకు డిస్ట్రిక్ట్ బ్యూరో, నియోజకవర్గ ఇన్‌ఛార్జెస్, మండల రిపోర్టర్స్ కావలెను. సంప్ర: 94939 47007, 97034 94177

■ Wanted School Incharge (Male) & Computer Teacher (Female) in Vijayawada. Qualification: Any Dgree. ✆ 76984 66666

■ బెంజిసర్కిల్, అజిత్‌సింగ్‌నగర్, సింగ్‌నగర్, పోట్టిపాడు మరియు గోశాల, పోరంకి ఏరియాలలో సెక్యూరిటీగా పనిచేయడానికి మరియు హౌస్‌కీపింగ్‌గా చేయుటకు Male/Female కావలెను. డ్యూటీ: 12 గం॥, జీ: 10,000-14,000, అర్హత: 10th P/F ✆ 96401 41999, 73860 12524

■ డేటా ఎంట్రీ ఆపరేటర్ Male / Female-2 డ్యూటీ 8 గం॥లు, డెలివరీ బాయ్స్-2 డ్యూటీ 12 గం॥లు, కానూరు 100 ఫీట్ రోడ్, న్యూ ఆటోనగర్. ✆ 81210 19808

■ B.Sc చదివిన Male / Female అభ్యర్థులు కావలెను. విజయవాడ సిటీలో వారికి ప్రాధాన్యత. జీతం: 15,000/- Ph: 63012 97488

■ గ్లోబల్ సోలార్ ఎంటర్‌ప్రైజెస్ వద్ద పని చేయుటకు రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, HR (F) మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ మేనేజర్స్ (M) ఆన్‌రోల్. 2 వీలర్ మస్ట్. శాలరీ: 10K-30K ✆ 73866 36667, 99898 48550

■ అసిస్టెంట్, టెలికాలర్, బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్, బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్, వెంటనే కావలెను. జీతం: 10,000 - 50,000 వరకు ఆసక్తి కలిగినవారు సంప్ర: 62819 10685, lifeplusmtm@gmail.com

■ విరూపాక్ష హస్తకళలు షాపులో పని చేయుటకు ఆడ, మగ హెల్పర్స్ కావలెను. ఐలాపురం హోటల్ ఎదురుగా, గాంధీనగర్, విజయవాడ-3 ✆ 94409 90985

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోర్స్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30 సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 91771 77244

■ అనుభవం ఉన్న లేడీ DTP ఆపరేటర్లు కావలెను. & షాపులో పని చేయుటకు ఇంటర్ చదివిన లేడి హెల్పర్స్ కావలెను. సంప్ర॥ ✆ 9494 18 34 34

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (విజయవాడ బ్రాంచ్) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు / పేషంట్ల సేవకు వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్, భో+ వసతి +జీతం: 15-18000/- ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 95420 47788, 92814 52843

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (హైదరాబాద్ - విజయవాడ) బ్రాంచీల కొరకు బైక్ మెకానిక్స్ వెంటనే కావలెను. భోజనం+ వసతి + జీతం: 20-30,000/- ✆ 94406 71190

■ ప్రముఖ ప్రింటింగ్ కంపెనీలో పని చేయుటకు సూపర్‌వైజర్స్, మిషన్ ఆపరేటర్స్, హెల్పర్స్ & ఆటో డ్రైవర్స్ కావలెను. ✆ 99123 41915, 76598 29999

■ శ్రీనివాస గ్రూప్స్ (నాగోల్, హైదరాబాద్) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు 10th ఆపైన చదివిన 20-30 సం. వయస్సు గల M/F వర్కర్లు కావలెను. భో+వ+జీ: 18-22000/- ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 99636 91122, 92814 65315

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (హైదరాబాద్ బ్రాంచ్) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు / పేషంట్ల సేవకు వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్, భో+ వసతి +జీతం: 16-18000/- ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 91332 71122, 95534 61177

■ WANTED: Helpers (Male & Female) 7 Nos for Multi-Brand 3 Wheeler Spares Distributor in Autonagar. Age: 18-40. Contact. 90002 39647, 92464 00116

■ మా సెక్యూరిటీ సంస్థ నందు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, ఆయాలు, హౌస్ కీపర్స్, వార్డ్ బాయ్స్ కావలెను. ✆ 89194 17824, 81788 18122

■ విజయవాడలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థకు పార్ట్ / ఫుల్ టైమ్ టీమ్ లీడర్స్, మార్కెటింగ్ పర్సన్స్, భార్యాభర్త ఫ్యామిలీ. కావలెను. ✆ 84999 40666, 99126 02024

■ వెస్ట్ ఇబ్రహీంపట్నం BPCL కంపెనీ పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు Male / Female కావలెను. జీతం : 14,000/& + PF + ESI, 9 గం॥ల డ్యూటీ ✆ 96036 77274

■ Looking for 1-4yrs Sales and Marketing experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Contact: 9494998833.

■ Universal కంపెనీకి వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం : 15,000 నుండి 20,000 వరకు సంపాదించుకోండి. అడ్రస్ వాట్సాప్ చేయండి. సెల్ : 95027 12418

■ Wanted Urgent Technicians in Security Systems Resetting Break Opens, Qul: ITI/ Diploma, Age: 25+, Gender Males, Freshers Also Accepted. ✆ 91543 59602

■ VJA 1 టౌన్ ఫంక్షన్స్ డ్యూటీకి VJA (rural) గుంటుపల్లి ఫార్మా కంపెనీలో వ: 45,Q: ఇంటర్ పైన.సఫారీ డ్యూటీ వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 99513 87899

■ బుక్‌వర్క్స్ నందు పనిచేయుటకు DTP ఆపరేటర్స్(జీతం :25000/- నుండి 30000/- వరకు) మరియు లేడీటెలికాలర్స్ (జీతం: 10000/- నుండి 15000/- వరకు) కావలెను. ✆ 9550483720

■ విజయవాడలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు అర్జెంటుగా కావలెను. రూమ్ + మీల్స్ ఫ్రీ. సెల్ : 79935 54872, 63046 04536

■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ : 20K. Ph: 8977639662, 8977639663

■ క్వాలిటీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15 వేలు - 40 వేలు, ఫ్రీ రూం+భోజనం. HYD. 8317512135

■ సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp.స్త్రీ/పురుషులు/నర్సులు కావలెను. జీతం: 25000/-నుండి 30,000/- వరకు ఇవ్వబడును. Hydలో క్రిస్మస్ నుండి సంక్రాంతి వరకే ఈ ఆఫర్ Ph: 8019117633/ 6302532832